# నవభూమి హైదరాబాద్

6 జూన్,2025 శుక్రవారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in


# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం

- ఈనెలాఖరులో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం
- జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చ
- ఉద్యోగులకు ఒక డీఏ, ప్రతి నెల రూ.700కోట్లతో ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిర్ణయం
- రూ.23వేల కోట్ల రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం
- ములుగు జిల్లా ఇంచర్లలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు 12 ఎకరాల కేటాయింపు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు.

**పెండింగ్ బిల్లుల చెల్లింపుపై...**

తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను టీజీఐఐసీకి బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని మంత్రిమండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కి ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై ఈ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రతతో సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఉద్యోగులకు ఒక డీఏ, ప్రతి నెల రూ.700కోట్లతో ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిర్ణయం తీసుకుంది. రూ.23వేల కోట్ల రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదించింది.

**కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి ఆమోదం**

జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు.ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

**రేపు యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన**

యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేయనున్నారు. గంధమల రిజర్వాయర్‌కి, ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి, యాదగిరిగుట్ట వేద పాఠశాలకి శంకుస్థాపన చేస్తారు. యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీకి ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు. తుర్కపల్లి పబ్లిక్ మీటింగ్‌లో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసగించనున్నారు.

**317 జీవోపై కీలక నిర్ణయం: భట్టి విక్రమార్క**

ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఒక డీఏ వెంటనే ఇస్తామని మాటిచ్చారు. మరో డీఏ ఆరు నెలల తర్వాత ఇవ్వాలని కేబినెట్‌లో తీర్మానం చేశామని చెప్పారు. హెల్త్ కార్డ్‌ల కోసం సీఎస్ చైర్మన్‌గా ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని వివరించారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు ప్రతినెల రూ. 700 కోట్లు చెల్లించాలని నిర్ణయించామని వెల్లడించారు. ఉద్యోగుల 12.5 నియామకానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులను తిరిగి సర్వీస్‌లోకి తీసుకోవద్దని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. డీపీసీ రెగ్యులర్‌గా జరిపి ప్రమోషన్స్ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు చేసిన ఉద్యోగుల బదిలీలు రద్దు చేసి పాత స్థానాల్లోకి తీసుకువస్తామని ప్రకటించారు. అంగన్‌వాడీల రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.2లక్షలకు పెంచామని తెలిపారు. 317 జీవో బాధితుల సమస్య పరిష్కరిస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**కేబినెట్‌కు మంత్రి సీతక్క ధన్యవాదాలు**

ములుగు జిల్లా ఇంచర్లలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం 12 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా పరిసర ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ సాగుతో పాటు ఉపాధి, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వెనకబడ్డ జిల్లా ములుగు పారిశ్రామికీకరణకు కేబినెట్ నిర్ణయంతో ముందడుగు పడిందని వెల్లడించారు. ములుగు జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి, కేబినెట్ సహచరులందరికీ ములుగు జిల్లా ప్రజల పక్షాన మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.



### గంజాయి కొట్టేసి, అమ్మాలని చూసి..

# ఎక్సైజ్ కానిస్టేబుల్ జైలుపాలు

- స్టేషన్ పరిధిలో పట్టుబడిన గంజాయి తస్కరణ
- బంధువు ద్వారా అమ్మకానికి యత్నం
- ఇద్దరిని అరెస్టు చేసిన షాద్‌నగర్ పోలీసులు



**షాద్‌నగర్-నవభూమి:** జల్సాలకు అలవాటుపడి, డబ్బు కోసం అడ్డదారి తొక్కిన ఓ ఎక్సైజ్ కానిస్టేబుల్ విధి నిర్వహణలో చేతి వాటం ప్రదర్శించాడు. తమ స్టేషన్ పరిధిలో పట్టుబడిన గంజాయి నుంచి కొంత మొత్తాన్ని కొట్టేసి, బంధువు ద్వారా దానిని అమ్మాలని చూసి పోలీసులకు చిక్కాడు. మరో నెల రోజుల్లో హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి అనగా కటకటాలపాలయ్యాడు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గులాం సుల్తాన్ అహ్మద్(52) అనే వ్యక్తి తాండూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు.
తాండూరు ఎక్సైజ్ పోలీసులు తమ స్టేషన్ పరిధిలో పట్టుబడిన గంజాయిని దహనం చేసేందుకు రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ సమీప నందిగామ వద్దకు తరలిస్తుండగా ఓ గంజాయి ప్యాకెట్(కిలోన్నర)ను గులాం సుల్తాన్ దొంగలించాడు. ఆ ప్యాకెట్‌ను తన బంధువు, షాద్‌నగర్‌కు చెందిన మహ్మద్ అంజాద్(32)కు అప్పగించిన సుల్తాన్.. దానిని విక్రయించమని చెప్పాడు.

అయితే, షాద్‌నగర్‌లోని ఫరూఖ్‌నగర్ ఈద్గా వద్ద గంజాయిని విక్రయించేందుకు వెళుతున్న అంజాద్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పోలీసు విచారణలో అంజాద్ తన బంధువు, ఎక్సైజ్ కానిస్టేబుల్ సుల్తాన్ బాగోతాన్ని బయటపెట్టాడు. దీంతో నిందితులు ఇద్దరినీ అరెస్టు చేసిన పోలీసులు గురువారం రిమాండ్‌కు తరలించారు.

### ఏసీబీ వలలో శామీర్పేట్ బిల్

# కలెక్టర్, కంప్యూటర్ ఆపరేటర్

- రూ. 20 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత

**మేడ్చల్-జూన్ 5(నవభూమి ప్రతినిధి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధి శామీర్పేటలో బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్న రాంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రావణ్ 20 వెయ్యిలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. రెండు ఇండ్ల కొనుగోలు చేసి మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వ్యక్తి వద్ద 20 వెయ్యిలు డిమాండ్ చేశారని ఎసిబి డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. సంవత్సరంన్నర కాలంగా మ్యుటేషన్ కోసం తిరుగగా, శామీర్పేట్ వార్డు ఆఫీసులో పని చేసే బిల్ కలెక్టర్ రాంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శ్రావణ్ పని చేయించేందుకు 20 వెయ్యిలు డిమాండ్ చేసినట్లు తమకు ఫిర్యాదు అందినట్లు డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ రోజు లంచం డబ్బులు తీసుకుంటుండగా వల పన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఎసిబి డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ కేసుతో ఇంకా ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయనే కోణంలో ఇంకా దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



మరోవైపు నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి ఇంటి నిర్మాణానికి సంబంధించి అసెస్మెంట్ కోసం ఇటీవల మున్సిపల్ కార్యాలయంలో ఉద్యోగులను సంప్రదించాడు. అందుకోసం రూ.6 వేలు లంచం ఇవ్వాలని కార్యాలయంలో ఇన్‌చార్జి ఆర్‌ఐగా పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ గైక్వాడ్ సంతోష్, అతని వద్ద అసిస్టెంట్‌గా పనిచేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి షోయబ్ అహ్మద్ డిమాండ్ చేశారు.

అయితే లంచం ఇవ్వడం ఇష్టం లేని సదరు వ్యక్తి.. ఆ విషయమై రెండు రోజుల క్రితం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ముందస్తు ప్రణాళికలో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఇద్దరు ఉద్యోగులకు ఇంటి యజమాని లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## చెట్లు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

### జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి..



**ఎల్బీనగర్–నవభూమి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మన్సూరాబాద్ పెద్ద చెరువు ప్రాంగణంలో వివిధ కాలనీల సంక్షేమ సంఘాలతో, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి చెట్ల మొక్కలను నాటి నీరు పోయడం జరిగిందని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ తరాల కొరకు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ చెట్ల మొక్కలు నాటి సంరక్షణ కొరకు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, జిల్లా పర్యావరణ కమిటీ కన్వీనర్ నాగపరిమిల, కో – కన్వీనర్ ప్రభాకర్ యాదవ్, నందికొండ గీతారెడ్డి, పద్మా రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు మునగాల హరీష్ రెడ్డి, మొరిశెట్టి సంతోష్, వివిధ డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాలనీ సంక్షేమ సంఘ ప్రమాణ స్వీకారం



**ఎల్బీనగర్ –నవభూమి:** హయత్ నగర్ డివిజన్‌లోని డిఫెన్స్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీ సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు నూతన కాలనీ సంక్షేమ సంఘం డిఫెన్స్ కాలనీ దేవాలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది, అదేవిధంగా కాలనీలోని సమస్యలు కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ , బీజేపీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి కాలనీ నూతన అధ్యక్షులు సత్తి రెడ్డి , ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ , కార్యవర్గ సభ్యులు వాసు గౌడ్ , పి శ్రీనివాస్ రెడ్డి , ఎన్. శ్రీనివాస్ రెడ్డి డా :శ్రీనివాస్ రావు కాలనీవాసులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గౌతమ్‌నగర్ ఆర్‌యుబి నిర్మాణం కోసం వివిధశాఖల అధికారులతో ఎమ్మెల్యే పర్యటన

**మల్కాజిగిరి –నవభూమి:** గౌతం నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్యూబి నిర్మాణం కోసం వివిధ శాఖల అధికారులతో కలిసి గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటించారు. రైల్వే, జిహెచ్ఎంసి , జలమండలి, ప్రాజెక్టు అధికారులతో కలిసి ఎమ్మెల్యే , డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు గౌతమ్ నగర్ రైల్వే గేట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్వరలో ఆర్యూబి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు స్థానిక పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నోములకు ఈసీజీ ఎక్సలెన్స్ అవార్డ్

- ◆ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్వామి ఆలయ ప్రాంగణంలో పర్యావరణ దినోత్సవం

**ఎల్బీనగర్ –నవభూమి:** డా. నొముల వెంకటేశ్వర్లుకి ప్రతిష్టాత్మక ఈసీజీ ఎక్సలెన్స్ అవార్డు 2025 ప్రదానం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ప్రముఖ విద్యావేత్త, మానసిక ఆరోగ్య ప్రచారకుడు, పర్యావరణ పరిరక్షణ కార్యకర్త డా. నొముల వెంకటేశ్వర్లు కి (చరిత్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు) ఈసీజీ ఎక్సలెన్స్ అవార్డు 2025 బహుమతిగా ప్రదానం చేయబడింది. ఈ అవార్డును శ్రీ గారెత్ విన్ ఓవెన్, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ వారు అందజేశారు. ఆయన లా నేచర్ డఫెన్సెర్ కార్యక్రమం ద్వారా విద్య, మానసిక ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణలో అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ అవార్డు ప్రదానోత్సవం నవగ్రహ వన ప్రతిష్ఠ మరియు ఇండో–యుకే గ్రీన్ డ్రైవ్ భాగంగా యాదగిరిగుట్టలోని పవిత్ర శ్రీ లక్ష్మీ హయగ్రీవ స్వామి ఆలయం ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు: బి. ప్రభాకర్ ఐపీఎస్ – చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, తెలంగాణ ప్రభుత్వం శ్రీ లక్ష్మికాంతం ఐఏఎస్ (రిటైర్డ్) %–% మాజీ జెఈఓ, తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీమాన్ ఎన్. లక్ష్మీ నరసింహాచార్యులు %–% ప్రధాన పూజారి, యాదాద్రి ఆలయం శ్రీ ఎం. హనుమంతరావు ఐఏఎస్ %–% జిల్లా కలెక్టర్, యాదాద్రి–భువనగిరి డా. వెంకటేశ్వర్లు గారు చరిత్ర పఠనాన్ని సామాజిక పరివర్తనానికి సాధనంగా మలిచారు. పాఠశాలలు, కళాశాలలలో మానసిక ఆరోగ్య అవగాహన, పర్యావరణ విద్య, మరియు హవామాన మార్పు–నైతికతలపై కొత్త పాఠ్యాంశాల అభివృద్ధిలో ఆయన క్రియాశీల పాత్ర పలు ప్రశంసలు





అందుకుంది. ఈ వేడుకలో డా. సునిత (సైకియాట్రిస్ట్), డా. మురళీధర్ (న్యూరాలజిస్ట్), డా. ఆదిత్య (పెడియాట్రిషన్) వంటి ఇతర ప్రముఖులకు కూడా అవార్డులు అందించబడ్డాయి. ప్రస్తుతం హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఆయనను, కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది గర్వంగా అభినందించారు. ఈ అవార్డు వ్యక్తిగత కృషికి గౌరవం కలిగించడమే కాకుండా, తల్లి భూమిని కాపాడటం, మానసిక ఆరోగ్యం పరిరక్షణ, మరియు మూల్యాధారిత విద్యను అభివృద్ధి చేయడం అనే సామూహిక బాధ్యతను గుర్తు చేసింది.

# కూకట్‌పల్లిలో డ్రగ్స్ కలకలం

- ◆ ఏపీకి చెందిన ఇద్దరు కానిస్టేబుళ్ల అరెస్ట్
- ◆ 820 గ్రాముల ఎఫీడ్రిన్ పట్టివేత
- ◆ పరారీలో ఇద్దరు సరఫరాదారులు

**కూకట్‌పల్లి, జూన్ 2, –నవభూమి:** కూకట్‌పల్లి పోలీసు స్టేషన్ పరిధిలో నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులో (ఎఫ్ఐఆర్ నెం.725/2025) రెండు తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేగేలా చేసింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ సాయుధ రిజర్వు పోలీస్ శాఖకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు డ్రగ్ సరఫరాకు పాల్పడినట్టు తేలింది. వారిని పోలీసులు అరెస్ట్ చేసి ట్రాన్సిట్ వారంట్‌పై తిరుపతి నుంచి హైదరాబాదుకు తీసుకువచ్చి కోర్టులో హాజరుపరిచారు. వివరాల్లోకి వెళితే...తిరుపతి హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ మూర్తి గుణశేఖర్ (38), హెడ్ కానిస్టేబుల్ పూజారి రాంచందర్ (50) నిందితులుగా గుర్తించారు. మోసం ద్వారా డబ్బు సంపాదించాలని ఇద్దరూ కలిసి డ్రగ్స్ సరఫరా చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డిల నుంచి ఎఫీడ్రిన్ డ్రగ్‌ను సేకరించారు. మే 29న మూర్తి గుణశేఖర్ తిరుపతిలో ఉన్నం సురేంద్ర అలియాస్ సూరి (31)కు 820 గ్రాముల ఎఫీడ్రిన్‌ను అందజేశాడు. సురేంద్ర తన మిత్రులు దోతిరెడ్డి హరీబాబు రెడ్డి (38), చెగూడి మెర్సీ మార్గరెట్ (34), షేక్ మస్తాన్ వలి (40), దేవరాజు యేసుబాబు (29)లతో కలిసి డ్రగ్‌ను హైదరాబాదులో విక్రయించేందుకు గుంటూరు మార్గం ద్వారా నగరానికి చేరుకున్నాడు. కూకట్‌పల్లిలో పట్టివేత...కూకట్‌పల్లి జయనగర్‌లో గదిలో సమావేశమైన నిందితులు జూన్ 2న డ్రగ్ పంపిణీకి ప్రణాళిక రచించారు.

అదే రోజు భాగ్యనగర్ కాలనీ పరిసరాల్లో డ్రగ్ వినియోగదారుల కోసం వెతుకుతున్న సమయంలో, వారి ప్రవర్తనపై అనుమానం వచ్చిన పోలీసు పట్రోలింగ్ బృందం వారిని అడ్డగించింది. ఓ నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న 820 గ్రాముల ఎఫీడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. తప్పించుకున్నా.. చివరకు అరెస్ట్ ఈ అరెస్టుల విషయం తెలుసుకున్న ఇద్దరు కానిస్టేబుళ్లు మూర్తి గుణశేఖర్, పూజారి రాంచందర్‌లు పరారయ్యారు. అయితే సాంకేతిక నిఘా, విశ్వసనీయ సమాచారం ఆధారంగా తిరుపతి జిల్లా చిల్లకూరు వద్ద వారిని పట్టుకుని హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. ఇంకా బెంగళూరుకు చెందిన డ్రగ్ పెడ్లర్ అప్పన్నతో పాటు సరఫరాదారులైన శ్రీనివాస్ రెడ్డి , ఈశ్వర్ రెడ్డి పరారీలో ఉన్నారు. యువతకు హెచ్చరిక...ఇటీవలి కాలంలో యువత, విద్యార్థులు గంజా, డ్రగ్స్ వలలో చిక్కుకుని నేరాలలో పాల్పడుతున్నారు. ఇది అనేక కుటుంబాలను నాశనం చేస్తోంది. యువత దీనికి బలి కాకుండా ఉండాలనీ, తల్లిదండ్రులు తమ పిల్లల ఆచరణలపై నిఘా పెట్టాలని సైబరాబాద్ పోలీసులు




## ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నేతలు

**ఉప్పల్–నవభూమి:** తెలంగాణ ప్రభుత్వ సలహాదారు (ప్రొటోకాల్, ప్రజా సంబంధాలు ) హర్కర వేణుగోపాలరావును కాంగ్రెస్ సీనియర్ నేతలు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్,జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి లు ఘనంగా సత్కరించారు. ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పనితీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. పార్టీలో పని చేసిన సీనియర్లకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని ఈ సందర్భంగా వారికి హామీ ఇచ్చారు. పార్టీ కోసం పనిచేసే నాయకులకు అవసరమైన సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేపడుతున్న పథకాల అమలు తీరిపై వారిని అడిగి తెలుసుకున్నారు.



# ఎంపీ వద్దిరాజు తన పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లుతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు



**హైదరాబాద్ -నవభూమి:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు, సన్నిహితులు వేం రాంచంద్రారెడ్డిలతో కలిసి నూతన వధూవరులు అక్షయ-ఉపేందర్ లకు ఆశీస్సులు అందజేశారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో గురువారం తన వద్ద పనిచేసే సాత్విక్ చెల్లె అక్షయ పెళ్లికి పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు, సన్నిహితులు రాంచంద్రారెడ్డిలతో కలిసి హాజరయ్యారు.దూదిగామ కవిత-రాజు దంపతుల ఏకైక కూతురు అక్షయ (సాత్విక్ చెల్లె)పెళ్లి కోమట్లగూడెం పైండ్ల స్వరూప-యాకయ్య ఏకైక కుమారుడు ఉపేందర్ తో ఇనుగుర్తిలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర,వద్దిరాజు కిషన్,వద్దిరాజు వెంకటేశ్వర్లు, వేం రాంచంద్రారెడ్డిలు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన బిజెపి నేతలు



**కూకట్‌పల్లి, -నవభూమి:**వివేకానంద నగర్ డివిజన్‌లో బీజేపీ ఆధ్వర్యంలో పచ్చదనం పరిరక్షణకు పెద్దపీట వేస్తూ గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డివిజన్ అధ్యక్షులు డా. ఎన్. వంశీ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. నరేష్, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి రంగారావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ అనేది ఒక్క రోజుతో ముగిసిపోయే బాధ్యత కాదని, ప్రతి ఒక్కరికి నిత్య జీవితంలో భాగం కావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గృహం ముందు ఒక్కొక్క మొక్క నాటితే భవిష్యత్ తరాలకు ఆక్సిజన్‌తో పాటు ఆరోగ్యవంతమైన జీవన వాతావరణం అందించగలదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి నాయకులు, డివిజన్ సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి నిర్వాహకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.





# ఘనంగా డా.సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలు

◆ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులతో ఘనంగా సంబరాలు






**కూకట్‌పల్లి, జూన్ 5, -నవభూమి:**కూకట్ పల్లి నియోజకవర్గం టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం జన్మదిన వేడుకలను స్థానిక కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బాలాజీనగర్ లో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజానోళ్ల లక్ష్మి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్ హాజరై కేక్ కట్ చేసి, పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. అలాగే పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు...బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షులు మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, మహిళా నాయకురాలు రమాదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులి శ్రీకాంత్ పటేల్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, గాజుల మహేష్ గౌడ్, ఓబిసి సెల్ చైర్మన్ నరేష్, యూత్ కాంగ్రెస్ నాయకుడు అర్షద్ సోను, ఎన్ ఎస్ యు ఐ నాయకుడు సూర్య పాల్గొన్నారు. అదేవిధంగా ఏఎంసి చైర్మన్ పుష్పారెడ్డి, కార్పొరేటర్ అభ్యర్థి దండుగుల యాదగిరి, బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి. సలీం తదితరులు హాజరయ్యారు. మహిళా నేతలు, యువత, మైనారిటీ ప్రతినిధులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పెద్దఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేదికపై డా. సత్యం శ్రీరంగం సేవలను గుర్తు చేసుకుంటూ పలువురు నేతలు ఆయన నేతృత్వ గుణాలను, సామాజిక సేవా దృక్పథాన్ని ప్రశంసించారు.

## బీసీ కమిషన్ కార్యాలయంలో బీసీ కమిషన్ సమావేశమై

# వివిధ అంశాల పట్ల చర్చ





**హైదరాబాద్ -నవభూమి:** ఇందులో ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగస్తుల వివరాల సేకరణ పై సమీక్ష సమావేశం జరిగింది . ఇందులో భాగంగా గడువులోగా సమాచారం సమర్పించనటువంటి వివిధ శాఖల కార్యదర్శులతో కమిషన్ సమీక్ష సమావేశం నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.ఈనెల 9, 10 , 11 తేదీలలో తొలగించబడిన 26 కులాల విషయంలో కమిషన్ నిర్వహించనున్న బహిరంగ విచారణ సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించడం జరిగింది.సుప్రీం కోర్ట్ కు కమిషన్ నివేదిక సమర్పించాల్సిన అవసరం ఉన్నందున తొలగించిన కులాల విషయంలో కులగణనలో నమోదైన జనాభా సామాజిక ఆర్థిక, విద్య, వెనుకబాటుతనం వివరాలను అందించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరాలని కమిషన్ నిర్ణయించింది.నిజామాబాద్ జిల్లా తాళ్ళ రాంపూర్ గ్రామంలో గత నెల వెలుగులోకి వచ్చిన బీసీల గ్రామ బహిష్కరణ అంశంలో నిజామాబాద్ కలెక్టర్ సమర్పించిన నివేదికను పరిశీలించి జిల్లా యంత్రాంగం స్పందించిన తీరును కమిషన్ ప్రశంసించింది.కేంద్ర ఓబిసి జాబితాలో చేర్చవలసిన నలభై కులాల విషయంలో త్వరగా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని నిర్ణయించింది.ఈ కార్యక్రమంలో చైర్మన్ జి.నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, రంగు బాల లక్ష్మి, బాల మాయ దేవి సభ్య కార్యదర్శి, శ్రీనివాసరావు డిప్యూటీ డైరెక్టర్, సతీష్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ మరియు లక్ష్మీనారాయణ రిసెర్చ్ ఆఫీసర్ పాల్గొనడం జరిగింది.

# 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**ఉప్పల్ -నవభూమి:**నాచారం డివిజన్లోని సాయి నగర్లో మిగిలి ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించడం అయినది.అలాగే ఇందిరానగర్ వీధి నెంబర్ 11,12లల్లో కొత్తగా సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు 25 లక్షల రూపాయలు మంజూరు చేయించడం అయినది. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఈ పనులకు భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నాచారం డివిజన్లో ఇలాంటి భూగర్భ డ్రైనేజీ సమస్యలు కానీ సిమెంట్ రోడ్ల సమస్యలు లేకుండా డివిజన్ ను ఉత్తమ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఈ కీర్తి మరియు వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ జలమండలి సిబ్బంది మరియు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, ఇందిరానగర్ వాసులు అలాగే సాయి నగర్ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,



# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ కడారి చంద్ర శేఖర్ రెడ్డికి గౌరవ డాక్టరేట్

**హైదరాబాద్ -నవభూమి:** ప్రఖ్యాత విద్యావేత్త, వ్యవస్థాపకుడు సామాజిక సంస్కర్త కడారి చంద్ర శేఖర్ రెడ్డికి USA టెక్సాస్,డల్లాస్‌లోని డేస్ప్రింగ్ థియోలాజికల్ విశ్వవిద్యాలయం ప్రతిష్టాత్మకమైన గౌరవ డాక్టరేట్ అవార్డు - 2025ను ప్రదానం చేసింది. ఈ అవార్డును జూన్ 4, 2025న హైదరాబాద్‌లోని సూర్య లోక కాంప్లెక్స్‌లో జి.ఎస్. హెచ్. ఎస్. టీ .ఏ చైర్మన్,వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం వరప్రసాద్ ప్రదానం చేశారు.విద్య సామాజిక సేవలకు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి చేసిన అద్భుతమైన కృషిని ఈ గౌరవప్రదమైన గుర్తింపు సత్కారం జరిగింది. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్



వ్యవస్థాపక చైర్మన్‌గా, ఆయన వివిధ శాఖలలో గత 25 ఏళ్లుగా 10,000 మందికి పైగా విద్యార్థులకు సాధికారత కల్పించారు. సమ్మిళిత విద్య పట్ల ఆయన నిబద్ధత వెనుకబడిన పిల్లలకు అందించే విస్తృత మద్దతులో ప్రతిబింబించింది .శ్రీ చంద్రశేఖర్ రెడ్డి సేవలు విద్యకు మించి విస్తరించి ఉన్నాయి, వాటిలో సామాజిక ఆవిష్కరణ, వ్యవసాయం ఆధారిత అనుభవపూర్వక అభ్యాసం చట్టపరమైన వాదన ఉన్నాయి. విద్వాస్ కిడ్స్ స్కూల్స్ సిఈఓ అమృతవనం అగ్రి ఫామ్ స్కూల్ ప్రారంభించి నడిపించడం జరుగుతున్నది.

# సరూర్ నగర్‌లో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్‌లో సంబరాలు

**హైదరాబాద్ -నవభూమి:**విద్యారంగంలో గత 26 ఏళ్ల పైగా విద్యారంగంలో విశిష్టమైనటువంటి సేవలు అందిస్తూ విద్యార్థులను ఉన్నత మార్గం వైపుకు తీసుకెళ్తూ వారి జీవితానికి చక్కటి మార్గదర్శకం చేస్తూ కొన్ని వేల మంది విద్యార్థులను తీర్చిదిద్దుతున్నందుకు గౌరవ డాక్టరేట్ లభించింది. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు చాలా ఘనంగా సంబరాలను జరుపుకున్నారు. గత 20 ఏళ్లు తమ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తూ దేశ రాష్ట్ర స్థాయిలలో ఎంతో ఉన్నతమైన స్థాయిలో దేశ విదేశాలలో తమ విద్యార్థులు కలలను సాకారం చేసుకున్నారని, అటువంటి వారిని ఒక లక్ష్యంతో లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్ ప్రయాణం సాగుతుందని డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు.







# ఉన్నతమైన వ్యక్తిత్వం వలనే డాక్టరేట్ సాధించగలిగారు




**హైదరాబాద్ -నవభూమి:** క్రమశిక్షణతో జీవితాన్ని గడుపుతూ ఉన్నతమైనటువంటి వ్యక్తిత్వం వలనే కడారి చంద్రశేఖర్ రెడ్డికి డాక్టరేట్ లభించిందని ప్రముఖ ఉపాధ్యాయుడు శోభన్ బాబు తెలిపారు. లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డిని గత కొన్ని సంవత్సరాలుగా అతి దగ్గరగా చూస్తున్నానని వారి లక్ష్యాలు ఆశయాలను వింటున్నప్పుడు అవి ప్రతి మనిషికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలబడతాయని తెలియజేశారు.

# కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు ప్రముఖ యోగా గురువు శ్రీ యోగేశ్వర్ గురూజీ

**హైదరాబాద్ -నవభూమి:** కృషి పట్టుదల వలనే ఎన్నో రకాల కార్యాలు





సాధ్యమవుతాయి ఒక ఉన్నతమైనటువంటి వ్యక్తిత్వంతో ఒక లక్ష్యాన్ని తన జీవితంలో అణువణువునా నింపుకొని అదే లక్ష్యం దృశ ముందుకు పయనిస్తున్నటువంటి ఉన్నతమైన వ్యక్తిత్వం డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి ప్రతి ఒక్క విద్యార్థి పట్ల ప్రత్యేకమైన శ్రద్ధతో పాఠశాల అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ అంచలంచలుగా గత 26 సంవత్సరాలుగా ముందుకు వెళ్లడం చాలా గొప్ప విశేషంగా భావిస్తున్నానని ప్రముఖ యోగా గురువు యోగేశ్వర్ గురూజీ తెలియజేశారు. అమృతవనం అగ్రి ఫామ్ రిసార్ట్ అనేటువంటి ఒక వ్యవసాయ క్షేత్రాన్ని విద్యార్థుల జీవితాల్లో పల్లె జీవనాన్ని చూపిస్తూ పూర్వకాలం గ్రామాల్లో జీవించే జీవన విధానం వారి సంస్కృతి అన్నిప్రతిబింబించే విధంగా ఒక నూతన సృష్టికి శ్రీకారం చుట్టారు. పాఠశాలలో చదువుకునే ప్రతి పిల్లవాడు గ్రామంలోని రైతు దగ్గర నుంచి రాష్ట్ర ప్రథమ పౌరుడి వరకు ఎటువంటి జీవన విధానం ఉంటుందో అవన్నీ వారి జీవితంలో ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించాలనే సదుద్దేశంతో ముందుకు సాగుతున్నందుకు వారికి డాక్టరేట్ రావడం చాలా సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలియజేశారు.

# డాక్టరేట్‌కు సరైన అర్హత కలిగినటువంటి ఉన్నతమైన వ్యక్తిత్వం పద్మజా రెడ్డి

**హైదరాబాద్ -నవభూమి:** శ్రీ కడారి చంద్ర శేఖర్ రెడ్డి గారికి గౌరవ డాక్టరేట్ అవార్డు లభించటం ఆయన దీర్ఘకాలిక సేవలను గుర్తించేదిగా, అత్యంత సముచితమైన బహుమతిగా భావించాలి. విద్య, వ్యవసాయం, న్యాయ సేవలు వంటి విభిన్న రంగాల్లో ఆయన చేసిన కృషి, సమాజ అభ్యున్నతికి ఆయన చూపిన అంకితభావం అభినందనీయమైనది. ఆయన నాయకత్వం యువతకు మార్గదర్శకంగా నిలిచింది, సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయన బాధ్యతాయుతమైన విధానం మరింత గొప్పదనం సంతరించుకుంటుందని వారిని అభినందిస్తూ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ చీఫ్ అకాడమిక్ అడ్వైజర్ పద్మజా రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఈ కడారి మాధవి రెడ్డి ప్రిన్సిపాల్ స్వప్న స్కూల్ ఇన్చార్జ్ అనిత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మొక్కల్ని నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం



**ఎల్బీనగర్ -నవభూమి:** పర్యావరణ దినోత్సవం జూన్ 5 సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 2 ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు మాట్లాడుతూ పర్యావరణం కాలుష్యం కావడం వలన అనేక రకాల సమస్యలు వస్తున్నాయని, అందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, ఏవో జయలక్ష్మి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఇ.యాదగిరి రెడ్డి, డా. ఎస్. శారదా దేవి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బి. నరసింహ ఐక్యూఏసి కోఆర్డినేటర్ మధు, అధ్యాపకులు డా. సుబ్రమణ్యం, డా. శ్రీపతి నాయుడు, డా. నాగరాజు, డా. గీతా నాయక్, డా. నాగేంద్ర, రమాదేవి, డా. విజయలక్ష్మి, డా. శశిధర్, డా. వెంకటలక్ష్మి, విద్యాసాగర్, మల్లేష్, డా. శేఖర్ డా. బాల నరసింహ, డాక్టర్ అవేస్, ప్రవీణ్, కృష్ణమోహన్, ఫిజికల్ డైరెక్టర్ డా. అనిత, ప్రశాంత్, సుధాకర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# అల్వాల్ చిన్నరాయిని చెరువులో హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాల కూల్చివేత

## అల్వాల్లో హైడ్రాధికారుల మొదటి కూల్చివేతలు

**అల్వాల్ , -నవభూమి:** అల్వాల్ సర్కిల్ పరిధిలోని 134 అడ్వాన్ డివిజన్లో అతి పురాతనమైన చిన్న రాయిని చెరువులో అక్రమ నిర్మాణాలను స్థానికుల ఫిర్యాదు మేరకు హైడ్రాధికారులు కూల్చివేశారు . గురువారం తెల్లవారుజాము నుండి పోలీసు బందోబస్తు మధ్యన కూల్చివేతలు జరిగాయి . స్థానికులు ప్రతికటించడంతో అధికారులకు స్థానికుల మధ్యన వాగ్వివాదం జరిగింది . అనుమతులు లేకుండా ఎఫ్‌టిఎల్ పరిధిలో మూడు భవనాలు అక్రమంగా నిర్మించాలని తేల్చిన అధికారులు కూల్చివేశారు . గత కొంతకాలంగా చిన్న రాయిని చెరువులో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు. 2001లో భారీ వర్షాల కారణంగా అల్వాల్ లోని మూడు చెరువుల పరిధిలో ఎఫ్టిఎల్ పరిధిని నిర్ణయించి చెరువు చుట్టూ బండి ఏర్పాటు చేశారు దాని లోపల ఎవరు నిర్మాణాలు చేపట్టిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అప్పుడే అధికారులు స్పష్టం చేశారు. 32 ఎకరాల పైచిలుకు ఉన్న చిన్న రాయిని చెరువులో 19 ఎకరాలకు కుదించి చుట్టూ బండిని ఏర్పాటు చేసి చెరువు కట్ట పైన సుందరీ కన్నా నిర్వహించారు . కాలక్రమేన తిరిగి మళ్లీ అక్రమ నిర్మాణాలు చేపట్టారు . చెరువును ఆనుకుని ఉన్న భారతి నగర్ , ఆదర్శనగర్ , ఇతర కాలనీవాసులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో భారీ బందోస్తమధ్యన కూల్చివేశారు .







# మాగంటి గోపీనాథ్ కోలుకోవాలని ఆకాంక్ష



**హైదరాబాద్, -నవభూమి:** జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని,ఆయన కోలుకోవాలని అభ్యుదయ కళా రంజని వ్యవస్థాపక కార్యదర్శి మొకిరాల ఉద్రసిన్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఆయన గత కొంతకాలంగా బాధపడుతున్నారని ఇటీవల ఆయనకు ఒక కిడ్నీ మార్పు చేశారని అప్పటినుండి ఆయన ఆరోగ్య పరిస్థితి మార్పు రాలేదని అయితే ఈరోజు ఆయనకు తీవ్ర అ స్వస్థతకు గురికావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లారు అనంతరం చికిత్స పొందుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు

# అన్ని బస్తీలలో మౌలిక సదుపాయాలకు పెద్ద పీటం: కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్ -నవభూమి:** కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారుల డిఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధికతో 36 లక్షలతో బీరప్ప గడ్డలో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ సిసి రోడ్డు నిర్మాణం పనుల్లో ఎటువంటి జాప్యం జరగకుండా,పనుల్లో నాణ్యత పాటించాలని నిర్మాణ సమయంలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.అదేవిధంగా బస్తీ వాసులతో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని బీరప్ప గడ్డ సీసీ రోడ్డు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయంలో బస్తీ వాసులకి కొత్త సీసీ రోడ్డు అందుబాటులోకి తెచ్చే విధంగా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బస్తీలను కూడా కాలనీలకు సమానంగా అభివృద్ధి చేస్తున్నామని చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులకు సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు,ఈకార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి,ముద్దం శ్రీనివాస్ యాదవ్,బాణాల నారాయణరెడ్డి,మార్కా శీను,గణేష్,పెట్టాల శీను,శ్యామ్,బాలు,బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోకొండ జగన్, కార్యదర్శి పిట్టల రామచందర్, వారి అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సత్యవతి అక్కని పరామర్శించిన రాష్ట్ర నాయకులు బన్నాల

**ఉప్పల్ -నవభూమి:** స్వల్ప అనారోగ్యంతో అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు అక్క సత్యవతిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి,కోకుండా జగన్,బాణాల నారాయణరెడ్డి,జిల్లెల్ల ప్రవీణ్,శ్యామ్,బంటి గౌడ్, తదితరులు ఉన్నారు,



# నిధుల సమీకరణపై దృష్టి సారించాలి

◆ రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్, -నవభూమి:** నిధుల సమీకరణపై అధికారులు తీవ్రంగా దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం కమిటీ చైర్మన్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సబ్ కమిటీ సభ్యుడు మంత్రి జూపల్లి కృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రెవెన్యూ రిసోర్స్ మొబలైజేషన్ క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ప్రతివారం జరుగుతుందని, తాజా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. తాజా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, వాటి ప్రగతిని వచ్చేవారం సమావేశంలో అంశాల వారీగా సమీక్షిస్తామని తెలిపారు. తాజా సమావేశంలో రెవెన్యూ రిసోర్స్ మొబిలైజేషన్ కు సంబంధించి వివిధ శాఖల ఉన్నతాధికారులు చెప్పిన అంశాలు, వాటి పురోగతిని నిరంతరం పరిశీలించడానికి ఆర్థిక శాఖలో ప్రత్యేక అధికారిని నిర్మించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. సమావేశంలో శాఖల వారీగా అంశాలను డిప్యూటీ సీఎం సుదీర్ఘంగా సమీక్షించారు.సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రెటరీ వికాస్ రాజు, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వీ,సి సి ఎల్ ఏ సెక్రటరీ నవీన్ మిట్టల్, మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్ , కమిషనర్లు హరిత, హరికిరణ్, విష్ణువర్ధన్, సురేంద్రమోహన్, బుద్ధ ప్రకాష్ జ్యోతి, ఇలంబర్తి , ఆర్ వి కర్ణ న్ తదితరులు పాల్గొన్నారు.

# మధుర మీనాక్షి అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లే

బిఆర్ ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ -నవభూమి:** చింతల్ డివిజన్ రొడా మేస్త్రి నగర్ లోని శ్రీశ్రీశ్రీ మధుర మీనాక్షి అమ్మవారి శ్రీ వీరభద్ర స్వామి మందిరంలో జరుగుతున్న బోనాల పండుగ మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మధుర మీనాక్షి అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, హైదరాబాద్ నగరంలోని మరే ప్రాంతంలో లేని విధంగా ఏకైక మీనాక్షి అమ్మవారి దేవాలయం ఉండడం, ఆ దేవాలయం మన కుత్బుల్లాపూర్ లో ఉండటం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే కి పూలమాల, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, గాజుల రామారం డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు మక్సూద్ అలీ, బస్వ రాజు, ప్రభాకర్ గుప్తా, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, చెట్ల వెంకటేష్, మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, బోయిని మహేష్, ఆంజనేయులు, గోవర్ధన్ రెడ్డి, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సాయి బాబా, సురేష్, జునైద్, ప్రసాద్, వాహీద్, ఆసిఫ్, గౌస్, ఆలయ కమిటీ సభ్యులు రాజు, కృష్ణ, అంజి, మర స్వామి, కుమార్, సురేష్, స్వామరాజ్, నవీన్, ఆనంద్, మురుగేష్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## భౌరంపేలోని సర్వే నెంబర్ 166లో

# కంజర్వేషన్ జోన్ తీసివేయాలి

**కుత్బుల్లాపూర్ -నవభూమి:** భూ భారతి రెవిన్యూ సదస్సు బౌరంపేట్ 166 సర్వే నెంబర్ రైతుల సమస్య పై బౌరంపేట్ కంజర్వేషన్ జోన్ తీసివేయాలని రైతుల పక్షాన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు కలిసి బాధితులకు అండగా లావణ్య పట్టా భూమిని భూ భారతి లో చేర్చాలని కంజర్వేషన్ జోన్ తీసివేయాలని రెవిన్యూ సదస్సులో అధికారికి పిర్యాదు చేశారు. గండిమైసమ్మ దుండిగల్ మండల పరిది బౌరంపేట్ లో భూ భారతి రెవిన్యూ సదస్సు నిర్వహించిన రెవిన్యూ అధికారులు ఈ సందర్బంగా బౌరంపేట్ 166 సర్వే నెంబర్ గురించి రైతుల పక్షాన మొదటి నుండి పోరాడుతున్న బీజేపీ నాయకులు, ఈరోజు రెవిన్యూ అధికారులను సంప్రదిస్తే 2015 లో రిజెక్ట్ లిస్ట్ లో పెడితే ఇన్ని రోజులు ఎం చేసింద్రు ఇప్పటి వరకు అప్పీల్ కు ఎందుకు వెళ్ళలేదు అంటుంటే బిత్తర పోయిన రైతులు రైతులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక ప్రజాప్రతినిధిని నమ్ముకొని అన్యాయం అయ్యాం అంటున్న రైతులు ఇగోఅయిపోతుంది అగో అయిపోతుంది అంటూ వాళ్ళను నమ్ముకుంటే వాళ్లే మాయొక్క భూమి మాకు కాకుండా చేశారంటే జీర్ణించుకోలేక పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతుంటే ప్రజలకు మేలు జరుగుతుందని ఆశ పడతారు కానీ అదే ప్రజలు మోసపోవడం జరుగుతుంది గత ప్రభుత్వం మా బౌరంపేట్ 166 సర్వే నెంబర్ రైతులను మోసం చేశారు పార్టీలు ఏవైనా సరే ప్రజలకు మేలు,న్యాయం, చేస్తే స్వాగతిస్తం కనీసం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఐన రైతులకు మేలు జరుగుతుందని ఆశిస్తున్నాం ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు గోనె మల్లారెడ్డి,దమ్మగారి ప్రభాకర్ రెడ్డి,డి సీతారాంరెడ్డి, కాంగ్రెస్ నాయకులు మిద్దెల యాదిరెడ్డి, అర్కల విజయ్ గౌడ్, పోచి మహేష్,సిహెచ్ సురేష్ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## రెవిన్యూ సదస్సులో అధికారికి ఫిర్యాదు



## దేవతారాధనతో మానసిక ప్రశాంతత: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ –నవభూమి:** సుభాష్ నగర్ డివిజన్ జీడిమెట్ల రాంరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ లక్ష్మీ గణపతి, ఆంజనేయస్వామి, నవగ్రహ దేవతల చతుర్దశ 14వ వార్షికోత్సవం, శ్రీ మల్లికార్జున స్వామి, శ్రీ షిరిడి సాయిబాబా, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవతల తృతీయ వార్షికోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై లక్ష్మీ గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కార్యసిద్ధి కలిగించే దైవం లక్ష్మీ గణపతి స్వామి అని, స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుడిమెట్ల హేమలత సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు సాయి కిరణ్,శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ కమిటీ సలహాదారులు వామన్ గుప్తా, రామలింగం గుప్తా, అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోవిందరావు, కోశాధికారి చంద్రమౌళి గుప్తా, మాధవరావు, ఉపాధ్యక్షులు బాలరాజు గుప్తా, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కల్పనకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

**కుత్బుల్లాపూర్ –నవభూమి:** నాణ్యమైన ఉత్పత్తులతో పాటు ఉపాధి కల్పనే ధ్యేయంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి సెవెన్ ఎలెవెన్ వర్క్ షాప్ ప్రారంభోత్సవంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఈరోజు దూలపల్లి లోని పారిశ్రామికవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన సెవెన్ ఎలెవెన్ టెక్నాలజీస్" వర్క్ షాప్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. న్యాయమైన ఉత్పత్తుల ఉత్పత్తితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన ధ్యేయంగా వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసినట్లయితే నిరుద్యోగ సమస్యను తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, యువజన అధ్యక్షులు పోలే శ్రీకాంత్, నాయకులు సాయి కిరణ్, సెవెన్ ఎలెవెన్ సంస్థ నిర్వాహకులు రాజేష్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.





### పెద్దచెరువు వద్ద మొక్కలు నాటిన

# కమిషనర్ వెంకటేశ్ నాయక్






**కుత్బుల్లాపూర్ –నవభూమి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా, అమృత్ 2.%ా% లో భాగంగా దుండిగల్ పెద్ద చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ వన మహోత్సవం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినారు, అదేవిధంగా మల్లంపేట నందు మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది అందరితో "స్వచ్ఛత ర్యాలీని" చేయించినారు, ప్రతి ఒక్కరూ ఇంటి నందే తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా చేసి మీ ఇంటికి వచ్చే స్వచ్ఛత ఆటోకి అందించాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయవద్దని అలా వేసిన వారిపైన జరిమానా విధిస్తామని, మున్సిపల్ స్వచ్ఛ ఆటో నుంచి వచ్చి చెత్తను మున్సిపల్ డంపింగ్ యార్డ్ వద్ద ఉన్నటువంటి డి ఆర్ సి సి వద్ద తడి చెత్త పొడి చెత్తగా వేరుచేసి తడి చెత్తను కంపోస్ట్చేయడంజరుగుతుంది పొడి చెత్తను రీసైక్లింగ్ కి పంపియడం జరుగుతుంది, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వర్షాకాలంలో భాగంగా ముందస్తుగా శుభ్రపరచాలని, దోమల వ్యాప్తి చెందకుండా ముందుగా యాంటీ లార్వా మందును నీళ్లు నిలువ ఉన్న ప్రదేశాలలో చల్లాలని అదే విధంగా సాయంత్రం వేళలో ఫాగింగ్ చేయాలని, ప్రతి ఒక్కరూ శ్రమదానంలో భాగంగా మున్సిపల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా అందరూ మొక్కలు నాటాలని లక్ష్యంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి పబ్లిక్ టాయిలెట్లు ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని, అదేవిధంగా మున్సిపల్ రోడ్స్ మరియు డ్రైనేజీలు రిపేర్లు చేయాలని వివరించినారు, ఈ కార్యక్రమం లో ,మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య, రెవిన్యూ ఆఫీసర్ ప్రభాకర్, మున్సిపల్ ఇంజనీర్ సురేందర్ నాయక్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్ ,వార్డ్ ఆఫీసర్లు మెప్మా మహిళ గ్రూప్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి





**కుత్బుల్లాపూర్ –నవభూమి:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా100 రోజుల కార్యక్రమం జూన్ 2 నుండి సెప్టెంబర్ 9 తేది వరకు "ఒక మార్పు అభివృద్ధికి మలుపు" అనే నినాదంతో పర్యావరణ పరిరక్షణ మరియు ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ఈ దిగువ తెలిపిన పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించనైనది. సరస్సు శుభ్రపరిచే కార్యక్రమం: స్థానిక నీటి వనరులను పునరుద్ధరించడానికి మరియు సంరక్షించడానికి ఒక సమిష్టి ప్రయత్నం వృక్షారోపణ కార్యక్రమం: పచ్చదనాన్ని పెంపొందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటడం. ఇంటి ఇంటికి వ్యర్థాల వర్గీకరణపై అవగాహన: మూల స్థాయిలో వ్యర్థాల వేర్పాటు ప్రాధాన్యతపై ప్రజలకు చైతన్యం కల్పించడం. ఆరోగ్య శిబిరం: ప్రజలకు ఉచిత వైద్య సేవల అందించడం.5. ప్లాస్టిక్ అవుట్ – ఫ్యాబ్రిక్ ఇన్": ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గిస్తూ, దుస్తుల సంచులు పంపిణీ మరియు ప్రదర్శన.. ప్లాస్టిక్ నిషేధం %ు% వ్యర్థాల వేర్పాటుపై ర్యాలీ: స్వయ సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మరియు ప్రజలు పాల్గొనడంతో ర్యాలీని నిర్వహించారు.

### పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ

# మొక్కలు నాటాలి: కమిషనర్ కృష్ణా రెడ్డి

**కుత్బుల్లాపూర్ –నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైజింగ్ 2047 కార్యక్రమంలో భాగంగా, జూన్ 5 న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొంపల్లీ మునిసిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి పర్యావరణ పరిరక్షణలో భాగంగా, లింగయ్య చెరువు వద్ద మొక్కలు నాటేకార్యక్రమంఘనంగానిర్వహించారు. అనంతరం దూలపల్లి లింగయ్య చెరువు నుండి దూలపల్లి వార్డ్ ఆఫీస్ వరకు స్వచ్ఛతపై అవగాహన కల్పించే నడక స్వచ్ఛ్ వాక్ ర్యాలీ కూడా నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో కమిషనర్ గారితో పాటు ప్రజా ప్రతినిధులు, మునిసిపల్ మేనేజర్ . యస్. వెంకటేశం , వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్, ఎస్జీ సభ్యులు, ఆర్పి లు, యువత, ప్రజలు, మునిసిపల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## భీమేశ్వరుని దయ,ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ -నవభూమి:** గాజులరామారం డివిజన్ శ్రీ బాలాజీ లేఅవుట్ నందు నూతనంగా నిర్మించనున్న శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సందర్భంగా వారు మాట్లాడుతూ... బాలాజీ లేఔట్ నందు తాను మొదటిసారి ఎమ్మెల్యేగా అయినప్పటినుండి కాలనీలో నెలకొని ఉన్న మంచినీటి సరఫరా, భూగర్భ డ్రైనేజీ, సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టి పూర్తి చేశామని అన్నారు. కాలనీలో నేడు ప్రతిష్టాపన చేపట్టనున్న దేవాలయ నిర్మాణంలో కాలనీవాసులు ఐకమత్యంతో ఉండాలని, దేవాలయ నిర్మాణం పూర్తి చేయడంలో భీమేశ్వర స్వామి ఆశీస్సులు, నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కు వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇబ్రహీం ఖాన్, చెట్ల వెంకటేష్, మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, బోయిని మహేష్, ఆంజనేయులు, గోవర్ధన్ రెడ్డి, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, దూలప్ప, సాయి బాబా, సురేష్, జునైద్, ప్రసాద్, వాహీద్, ఆసిఫ్, గౌస్, బాలాజీ లేఔట్ కాలనీవాసులు విశ్వనాథ్ రెడ్డి, అర్జున్ రావు, శ్రీనివాసులు, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలను నాటిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి ,జగద్గిరిగుట్ట సీఐ నరసింహ

### పచ్చదనాన్ని పెంచుకుందాం.. పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**కుత్బుల్లాపూర్ -నవభూమి:** నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లోని చిత్తారమ్మ దేవి నగర్‌లో గల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు పర్యావరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి జగద్గిరిగుట్ట సిఐ నరసింహ మొక్కలు నాటి పచ్చదనంతో పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే సందేశాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ ఈ విధంగా చెట్లను నాటితే అవే ప్రగతికి మెట్లు అని నినదించారు. అదేవిధంగా పిల్లలందరూ తమ పుట్టినరోజు నాడు ఒక మొక్కను నాటినట్లయితే భావితరాలకి స్వచ్ఛమైనపర్యావరణం ఇవ్వవచ్చని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ శ్రీమతి చైతన్య పున్నారెడ్డి ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తురపల్లిలోని గేట్ నంబర్ 249 సందర్శన - సైట్ తనిఖీ





**అల్వాల్, -నవభూమి:** అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని తుర్కపల్లిలో చేపట్టనున్న పనులను పరిశీలించినట్లు కార్పొరేటర్ రాజ్ జితేంద్ర అన్న చెప్పారు . గురువారం రోడ్ అండర్ బ్రిడ్జి నిర్మాణం గురించి అధికారులతో ఆన్-సైట్ సంప్రదింపుల కోసం తుర్కపల్లిలోని గేట్ నంబర్ 249 ని సందర్శించాము. రైల్వే శాఖ, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుధ్యం విద్యుత్ శాఖల అధికారుల సమక్షంలో తనిఖీ జరిగిందని వివరించారు.ప్రస్తుత ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి ముఖ్యంగా పాదచారులకు ద్విచక్ర వాహనదారులకు సజావుగా కదలికను నిర్ధారించడానికి, పూర్తయ్యే వరకు తాత్కాలిక పరిష్కారంగా సెకండరీ అప్రోచ్ రోడ్డును ప్లాన్ చేస్తున్నాము. సైట్‌ను సంయుక్తంగా మూల్యాంకనం చేశారు నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయడానికి విద్యుత్ స్తంభాలు కేబుల్‌లను మార్చడం ప్రాధాన్యత ఇవ్వబడిందని దీనికి సమయం పట్టే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్మికులు, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు, సెల్, సెల్, మైనారిటీ నాయకులు, సభ్యులు బహుళ కాలనీల నివాసితులు చురుకుగా పాల్గొన్నారు, వారు తమ బలమైన మద్దతును చేపట్టబోయే పనులకు పూర్తి సహకారం అందిస్తున్నారని ఆయన చెప్పారు

## భీమేశ్వర స్వామి ఆలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ -నవభూమి:** నియోజక వర్గం పరిధిలో గాజులరామారం బాలాజీ లేఔట్ లో భీమేశ్వర స్వామి వారి ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు సాయి నాథ్ నేత మురళీకృష్ణ జగదీష్ గుప్తా వీరాచారి తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు





## 6న జూపల్లితో సమావేశం



**హైదరాబాద్ -నవభూమి:**ఉద్యమ కార్యచరణలో భాగంగా తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర చైర్మన్ అనువోజు వెంకటేశంలి ఆధ్వర్యంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ కుమార్ ని నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నందు కలిసి 6.వ తారీకు మంత్రి జూపల్లి ని కలిసే విషయమై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ను కోట వీరస్వామి శాలువా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి పేరాల యాదగిరి ప్రచార కార్యదర్శి నకిరేకంటి చిరంజీవి సాంస్కృతిక విభాగం సభ్యురాలు పరకాల రమ సీనియర్ కళాకారుడు గిలకత్తుల రమేష్ గౌడ్ మాచర్ల శ్రీనులి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ భీమేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్-నవభూమి:**నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం బాలాజీ లేఔట్‌లో శ్రీ శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వేద పండితుల ఆశీర్వచనల మధ్య స్వామివారి ఆశీస్సులు పొందారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గాజులరామారం బాలాజీ లేఔట్ లో కాలనీవాసుల మానసిక ప్రశాంత కోసం,నూతన దేవాలయం నిర్మాణం చేపట్టడం చాలా సంతోషంగాఉందన్నారు..దేవాలయలలో రాజకీయ, కుల, మత బేధాలు లేకుండా మానసిక మనుగడకు మందిరాలే ముఖ్య మార్గం అన్నారు..నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ఎల్లప్పుడు కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు చౌదరిగారి బుచ్చి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు అంజన్న, వెంకటేశ్వర్లు, తీర్మాల్, వేణు, కళ్యాణ్, నాగరాజు, ధర్మ, శ్రీధర్ గార్లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## రోడ్డు ప్రమాదంలో ఖిద్మతే ఇన్సానియత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇబ్రహీం మృతి

**కొత్తగూడెం -నవభూమి:** సేవా తత్పరుడు స్నేహశీలి ఖిద్మతే ఇన్సానియత్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఇబ్రహీం ఖమ్మం జిల్లా కూసుమంచి జీళ్ళ చెరువు వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జాతీయ రహదారిపై ప్రమాదవశాత్తు కార్ బోల్తాపడడంతో కొత్తగూడెం బూడిదిగడ్డకు చెందిన మహమ్మద్ ఇబ్రహీం (35) అక్కడికక్కడే మృతి చెందారు. కొత్తగూడెం నుండి హైదరాబాద్లోని బంధువుల వద్దకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది.

మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఖమ్మం ప్రభుత్వ అస్పత్రి లో పోస్ట్ మార్టమ్ పూర్తీ అయింది.

మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. శుక్రవారం కొత్తగూడెం లో అంత్యక్రియలు జరుగుతాయని సన్నిహితులు తెలిపారు. ఇబ్రహీం మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.


# పని చేయించుకుని డబ్బులు ఇవ్వని ఫణీంద్ర చౌదరిపై చర్యలు కోరిన నిర్మాణ దారులు

**పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు**



**కూకట్‌పల్లి, జూన్ 5, (నవభూమి ప్రతినిధి) :** మై హెూమ్ అంకుర ప్రాజెక్టులో పని చేసిన నిర్మాణ కార్మికులు, కాంట్రాక్టర్లు తమకి రావాల్సిన బకాయిలను ఇప్పటివరకు చెల్లించకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కేసులో ప్రధానంగా విమర్శల పాలవుతున్న ఫణీంద్ర చౌదరిపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మై హెూమ్ అంకుర ప్రాజెక్టులోని కొన్ని గృహాల నిర్మాణానికి సంబంధించి యం.ఈ.పీ. ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ద్వారా ఫణీంద్ర చౌదరి కాంట్రాక్ట్ తీసుకున్నాడు. అనంతరం ఓర్సు రాజు అనే వ్యక్తి సబ్ కాంట్రాక్టుగా పనులు చేపట్టి, కార్మికులతో కలిపి కోటి 46 లక్షల రూపాయల విలువైన పనులు పూర్తి చేశాడు. ఈలోగా రూ.90 లక్షల వరకు చెల్లించినా, మిగతా బకాయిలను అడిగితే అసంబద్ధమైన సమాధానాలతో తప్పించుకుంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా, మీ పని నచ్చలేదు అనే నెపంతో వేరే వారికి పనులు అప్పగించామంటూ పనుల విలువను నిరాకరిస్తున్నారని వారు వెల్లడించారు. పని పూర్తయ్యాక మరోసారి వేరే కాంట్రాక్టర్లకు ఎందుకు ఇచ్చారో, ఆ పని ఆర్డర్‌లు, బిల్లులతో సహా వివరాలను తేల్చాలని డిమాండ్ చేశారు. కార్మికులకు జీతాలే ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. మా శ్రమకు న్యాయం కావాలి అని ఓర్సు రాజు వాపోయారు. ఈ మేరకు వారు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ ఫిర్యాదును స్వీకరించి విచారణ ప్రారంభించినట్లు సమాచారం.

# పరీక్షల్లో ఫెయిల్ అయిన ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**కూకట్‌పల్లి, జూన్ 5, నవభూమి ప్రతినిధి** :ఇంటర్మీడియట్ ఫలితాల విడుదల తరువాత తీవ్ర మానసిక ఆందోళనకు గురైన ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పద్మా నగర్ ఫేజ్ 1లో గురువారం చోటుచేసు కుంది. మృతురాలి వివరాలు ఇలా ఉన్నాయి: పలాని చంద్ర ప్రియ (16), అల్విన్ కాలనీలోని విజేత జూనియర్ కళాశాలలో ఎంఈసీ విద్యార్థిగా చదువుతున్నది. ఆమె తండ్రి పలాని చక్రపాణి ఒక ప్రైవేట్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. కుటుంబం పద్మానగర్ ఫేజ్ 1లో నివసిస్తోంది. బాలానగర్ సీఐ నర్సింహా రాజు వెల్లడించిన వివరాల ప్రకారం, గురువారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అప్పటికే తల్లి బయట పనుల్లో ఉండగా, సోదరుడు ఇంటికి వచ్చి చూసే సరికి చందన ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని కనిపించింది. వెంటనే పొరుగువార సహాయంతో ఆమెను కిందికి దించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు,.అని సీఐ తెలిపారు..చందన ఇంటర్మీడియట్ పరీక్షల్లో నాలుగు విషయాల్లో ఫెయిల్ అయిందని, ఆ విషాదానికి ఆమె తీవ్రంగా స్పందించి ఆత్మహత్యకు పాల్పడినట్టు తండ్రి ఫిర్యాదులో పేర్కొన్నారు. చందన రాసిన సూసైడ్ నోట్ కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై బాలానగర్ పోలీసులు సెక్షన్ 194 ప్రకారం అనుమానాస్పద మృతి కేస్ నమోదు చేశారు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ విషాదకర ఘటనపై సమాజం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. విద్యార్థులపై అధిక ఒత్తిడిని తగ్గించేందుకు తల్లిదండ్రులు, విద్యాసంస్థలు మరింత జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## సిఐడీ అదనపు డీజీగా చారుసిన్హా బాధ్యతలు

తెలంగాణ సీఐడీ అదనపు డీజీగా 1996 బ్యాచ్ ఐపీఎస్ అధికారిణి చారుసిన్హా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతినబూనుదాం

## ■ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బోడుప్పల్ బ్రాంచిలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

హైదరాబాద్/బోడుప్పల్–నవభూమి:ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బోడుప్పల్ బ్రాంచ్లో జూన్ 5, 2025న పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించే విధంగా విశేష కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని ప్రకృతిపట్ల తమ కర్తవ్యాన్ని తెలియజేశారు.

కార్యక్రమం ఆరాధనతో ప్రారంభమై, CCA ఇన్‌చార్జి శ్రీమతి ప్రియాంక (ఇంగ్లీష్ ఫెసిలిటేటర్) స్వాగత ప్రసంగంతో ముందుకు సాగింది. హైస్కూల్ ఇన్‌చార్జ్ శ్రీమతి మంజుల, సైన్స్ టీచర్ శ్రీమతి ఆర్. మాధవి, CCA ఇన్‌చార్జి శ్రీమతి ప్రియాంకల మార్గదర్శకత్వంలో పలు చైతన్యకర కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

**చెట్లను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రీన్ అంబాసిడర్:** విశిష్ట అతిథిగా విచ్చేసిన చైర్మన్ డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి (గ్రీన్ అంబాసిడర్, విద్యా రత్న పురస్కార గ్రహీత) చెట్లను నాటి విద్యార్థుల్లో పర్యావరణ పట్ల అభిమానం కలిగించారు. విద్యార్థులతో కలిసి చెట్లు నాటి, ప్రకృతి పరిరక్షణపై సందేశం అందించారు.

**సృజనాత్మకతతో సందేశాలు**

విద్యార్థుల మధ్య పోస్టర్ మేకింగ్, స్లోగన్ రైటింగ్, మరియు పర్యావరణ అవహేళనపై నాటకం నిర్వహించబడ్డాయి. విద్యార్థుల ప్రతిభ, విజ్ఞానం, సంకల్పం ఈ కార్యక్రమాల్లో ప్రతిబింబించాయి.

అధ్యక్షత వహించిన డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి సందేశం ఇస్తూ..

"ప్రకృతి మన బాధ్యత మాత్రమే కాదు – అది మన జీవనాధారం. చెట్లు మాకు ఊపిరి ఇస్తాయి, జలస్రోతాలు మనకు జీవం ఇస్తాయి. ప్రకృతిని నాశనం చేస్తే మనల్ని మనమే నాశనం చేసుకున్నవారమవుతాం. ఈ రోజే మనం మారుదాం – రక్షణ కోసం కాదు, భవిష్యత్తు కోసం."

శాస్త్ర ఉపాధ్యాయురాలు శ్రీమతి మాధవి CCA ఇన్‌చార్జి శ్రీమతి ప్రియాంక మాట్లాడుతూ:

"విజ్ఞానం పుస్తకాలకే పరిమితం కాకూడదు. మనమే మార్పుకు మూలకారణంగా ఉండాలి. Reduce, Reuse, Recycle - ఈ మూడు పదాలను జీవనవిధానంగా మార్చుకోవాలి."

హైస్కూల్ ఇన్‌చార్జ్ శ్రీమతి మంజుల పేర్కొంటూ:

"పిల్లలే మార్పు విత్తనాలు. ప్రకృతిని గౌరవించే విలువలతో వారిని పెంపొందిస్తే, భవిష్యత్తు సుసంపన్నంగా మారుతుంది. మీరు చిన్నవాళ్లే కావచ్చు, కానీ మార్పు తెచ్చే శక్తి మీలో ఉంది."

గ్రీన్ ప్రతిజ్ఞ – ప్రకృతికి ఓ మాట

9వ తరగతి విద్యార్థి ఎం.విక్రమ్ నేతృత్వంలో విద్యార్థులందరూ గుండెలలో ఆశయంతో, నోళ్ళలో ప్రతిజ్ఞతో పర్యావరణ పరిరక్షణకు శపథం చేశారు:

"మేము, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్, బోడుప్పల్ విద్యార్థులు, నీటిని కాపాడుతాం, చెట్లు నాటుతాం, ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెబుతాం, పర్యావరణ అవగాహనను పంచుతాం. గ్రీన్ జీవనశైలి పాటించి, ఇతరులను స్ఫూర్తిగా చేస్తాం."

**జాతీయ గీతంతో ముగింపు**

కార్యక్రమం ఓ ఉత్సాహభరితమైన ఓటు ఆఫ్ థ్యాంక్స్‌తో ముగిసింది. జాతీయ గీతం ఆలపించడంతో దేశభక్తి ప్రకృతి పట్ల కర్తవ్యబోధ కలిగింది.

లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ పిల్లలను సాంప్రదాయ విద్యతో పాటు సామాజిక బాధ్యతలు నేర్పిస్తూ, భావితరాలను సజీవంగా తీర్చిదిద్దుతోంది.












# ఘనంగా శివదుర్గ ఎల్లమ్మ తల్లి దేవాలయంలో పునఃప్రతిష్ఠ మహెూత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావులు






**కూకట్‌పల్లి, జూన్ 05 (నవభూమి ప్రతినిధి) :** ఓల్డ్ బోయిన్‌పల్లి ప్రాంతంలోని శివదుర్గ ఎల్లమ్మ తల్లి నమిత దేవాలయంలో దుర్గమాత సమేత పరమేశ్వర స్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాల పునఃప్రతిష్ఠ మహెూత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన ముఖద్వారం ప్రారంభోత్సవ కార్యక్రమం ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం అమ్మవారి దివ్య దర్శనం గావించి ఆమె కృపాకటాక్షానికి పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపి ఈటల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావు లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం

## ఆలయ నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు విరాళంగా ఇచ్చిన వడ్డేపల్లి రాజేశ్వరరావు.

**కూకట్‌పల్లి, జూన్ 05, (నవభూమి ప్రతినిధి) :** మూసాపేట్ శ్రీ పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ, శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఒగ్గుడోలు గురువులు వేద మంత్రోచ్చారణలతో వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. మూసాపేట్ అమ్మవార్ల ఆలయ నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయలు విరాళంగా ఇచ్చిన వడ్డేపల్లి రాజేశ్వరరావు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు రూ.5 లక్షలను విరాళంగా ఇచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించారు. అమ్మవారు వారిని వారి కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని ఆలయ అభివృద్ధిలో వారి సహకారం ఎల్లప్పుడూ కమిటీ సభ్యులకు ఉండాలన్నారు. భక్తుల ఉత్సాహం, సభ్యుల సహకారంతో మహెూత్సవం విజయవంతంగా ముగిసింది.





# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు

## ప్రత్యేక పూజలు చేసిన బండి రమేష్



**కూకట్‌పల్లి, జూన్ 05, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ వివేకానంద నగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ భూనీళా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 13వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయూరారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు మోయినుద్దిన్, నరసింహ యాదవ్, మస్తాన్ రెడ్డి, కనకయ్య, శ్రీనివాస్ రెడ్డి, రవి ముదిరాజ్, సతీష్ రెడ్డి, ధర్మారావు, దేవస్థాన కమిటీ సభ్యులు పులి గోళ్ళ శ్రీనివాస్ యాదవ్, ఏడుకొండలు, శ్రీనివాస్, ప్రకాష్, ముకుంద రామారావు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**కూకట్‌పల్లి, జూన్ 05, (నవభూమి ప్రతినిధి) :** భవిష్య తరాలకు శుభ్రమైన వాతావరణం అందించాలంటే పర్యావరణాన్ని కాపాడడం అత్యంత అవసరం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి డివిజన్‌లో గురువారం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాశ్ రావు, అర్వనపల్లి సూర్యారావు, వడ్డేపల్లి రాజేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు లు హాజరై మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటి, పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, నాయకులు ఈరంటి సాయి కుమార్, కట్ట శంకర్ రెడ్డి, చంద్రప్రకాశ్ రెడ్డి, వీరన్ కుమార్, ఫణీంద్ర శర్మ, సంతోష్ గుప్తా, వినయ్, మంజునాథ్, క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.





# వృద్ధాశ్రమానికి చీరలు, నిత్యావసర వస్తువుల పంపిణీ సేవ్ ఎ లైఫ్ సంస్థ

**కూకట్‌పల్లి, జూన్ 05, (నవభూమి ప్రతినిధి) :** కూకట్‌పల్లి కేపీహెచ్బీ పరిధిలోని వసంత్‌నగర్ కాలనీలో ఉన్న సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యూమానిటీ) సంస్థ ఆధ్వర్యంలో గురువారం మయూరినగర్‌లోని ఆశ్రేయ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు రాణాప్రతాప్ సూరగన జన్మదినాన్ని పురస్కరించుకుని వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి శరత్ సూరగన, సుభాషిణి సూరగన దంపతులు, ఆరేపల్లి కేశవ చక్రవర్తి, హిమబిందు దంపతులు విరాళంగా సహకరించారు. ఇటీవల వృద్ధాశ్రమంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వృద్ధులకు నెల రోజుల పాటు సరిపడే నిత్యావసర వస్తువులను దుబాయ్ వాసులు ఆరేపల్లి నాగరాజు, లీనా దంపతులు విరాళంగా అందజేశారు. సంస్థ తరపున అనసూయ సూరగన, శంకరరావు, వృద్ధాశ్రమ నిర్వాహకులు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రాఫెల్!

**న్యూఢిల్లీ-నవభూమి:** రాఫెల్ యుద్ధవిమానాలకు అవసరమైన ఫ్యూస్‌లాజ్‌ను(విమాన మధ్య భాగాన్ని) ఇకపై భారత్‌లోనే తయారు చేయనున్నారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) సంస్థ వీటిని తయారు చేయనుంది. ఈ మేరకు ఫ్రాన్స్‌కు చెందిన రాఫెల్ విమానాల తయారీ సంస్థ దసో ఏవియేషన్‌తో టీఏఎస్ఎల్ 4 ఒప్పందాలు కుదుర్చుకుంది. ఫ్యూస్‌లాజ్ తయారీ కేంద్రాన్ని టీఏఎస్ఎల్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. నౌకాదళానికి రాఫెల్ మెరైన్ జెట్లు అందజేయడానికి భారత ప్రభుత్వం ఫ్రాన్స్‌తో ఈ ఏడాది ఏప్రిల్‌లో రూ.64 వేల కోట్ల ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. దాని ప్రకారం రాఫెల్ జెట్ల బాడీ ఉత్పత్తికి ఒక కేంద్రాన్ని భారత్‌లో ఏర్పాటు చేయాల్సి ఉంది. దాన్నే హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రంలో రాఫెల్ యుద్ధ విమానాలకు అవసరమైన ఫ్యూస్‌లాజ్ సహా కీలక సామగ్రిని తయారు చేస్తారు. విమానానికి ఫ్యూస్‌లాజ్ అత్యంత కీలకమైన భాగం. ఇది సిలిండర్ ఆకారంలో ఉంటుంది. విమానాల వినియోగాన్ని బట్టి ఫ్యూస్‌లాజ్‌ను డిజైన్ చేస్తారు. 2028 ఆర్థిక సంవత్సరానికల్లా ఫ్యూస్‌లాజ్ తయారీని హైదరాబాద్‌లో ప్రారంభించనున్నారు. నెలకు రెండు ఫ్యూస్‌లాజ్‌ను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రాఫెల్ యుద్ధ విమానాలకు అవసరమైన ఈ ఫ్యూస్‌లాజ్‌లను ఫ్రాన్స్ వెలుపల తయారు చేయనుండడం ఇదే తొలిసారి. ఇది రక్షణ ఉత్పత్తుల తయారీలో 'మేకిన్ ఇండియా'కు ఊతమిచ్చే ప్రాజెక్టు అని నిపుణులు పేర్కొంటున్నారు.

భారత్‌లో తమ సరఫరా ప్రక్రియను బలోపేతం చేయడానికే ఈ నిర్ణయాత్మక అడుగు వేసినట్లు దసో ఏవియేషన్ చైర్మన్ ఎరిక్ ట్రాపియర్ చెప్పారు. తమతో కలిసి పనిచేస్తున్న టీఏఎస్ఎల్‌కు కృతజ్ఞతలు చెప్పారు. భారత ఏరోస్పేస్ పరిశ్రమలో టీఏఎస్ఎల్ ప్రధాన సంస్థగా ఉందన్నారు. రాఫెల్ యుద్ధవిమానాలను మరింత వేగంగా సరఫరా చేయడానికి ఈ భాగస్వామ్యం ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. భారత ఏరోస్పేస్ రంగంలో దసోతో తమ భాగస్వా మ్యం కీలక అడుగు అని టీఏఎస్ఎల్ సీఈవో, ఎండీ సుకరణ్ సింగ్ చెప్పారు. టీఏఎస్ఎల్ సామర్థ్యాలపై నమ్మకం ఉండబట్టే దసో ఏవియేషన్ రాఫెల్ ఫ్యూస్‌లాజ్ తయారీ బాధ్యతలను అప్పగించిందని ఆయన తెలిపారు.



